# జనవరి - 2014
# రాశిఫలాలు
# మకరం

**మొదటి వారం :** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. బంధువులను, సన్నిహితులను కలిసి ముఖ్యమైన విషయాలు చర్చిస్తారు. నామమాత్రపు విజయాలు సాధిస్తారు. అస్తవ్యస్తంగానున్న చాలా వ్యవహారాలను మీ వ్యక్తిగత ప్రతిభతో చక్కదిద్దుతారు. నష్టాలను ఆదిలోనే వారించగలుగుతారు. ఆత్యాశకు పోరు కలిగిన దానితోనే తృప్తిపడతారు. కుటుంబ వ్యవహారాలు సైతం సానుకూలంగా ఉంటాయి.వాహనయోగ సూచన. నూతన ఉద్యోగ ప్రయత్నాలను ముమ్మరం చేస్తారు. ఆత్మస్థైర్యాన్ని ఉత్సాహాన్ని కలిగి ఉంటారు. నిత్యం రుద్రకవచం పఠించండి.

**రెండవ వారం :** రొటీన్ సంతకాల విషయంలో జాగ్రత్తలు పాటించండి. న్యాయ నిపుణుల సలహాలను పరిగణలోనికి తీసుకుంటారు. విహారయాత్రలకు గాను తేదీలను ఖరారు చేసుకుంటారు. మీ నడవడికి సూటిగా ఉంటుంది. మీ పై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న వారిని గుర్తించి వారికి దూరంగా ఉంటారు. ఆర్థిక విలువైన పత్రాల భద్రతా విషయంలో జాగ్రత్తలు అవసరం. ఆదాయ వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన అంశాలలో కొంత సందిగ్ధత, స్తబ్ధత చోటు చేసుకుంటాయి. నూతన ప్రణాళికలను రూపొందించు కుంటారు. నిత్యం సిద్ధ గంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పూజించండి.

**మూడవ వారం :** గురుమౌఢ్యమి కారణంగా సుదూరప్రాంత ప్రయాణాలలో ముఖ్యమైన వ్యవహారాలలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయి. కుటుంబ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించడానికి గాను కావలసిన సలహాలను, సూచనలను పెద్దల నుండి అందుకుంటారు. మారుతున్న కాలానికి అను గుణంగా మీరూ.. మార్పును కోరుకుంటారు. నిష్కారణమైన తగాదాలు అపనిందలు తప్పకపోవచ్చు. జీవితభాగస్వామితో వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. మిత్ర బృందంలోనికి కొత్త వారికి చోటు కల్పిస్తారు. నిత్యం గృహంలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగినది.

**నాలుగవవారం :** ఇతరుల అతి జోక్యం వలన కుటుంబ కలహాలు ఏర్పడే సూచనలు ఉన్నాయి. జాగ్రత్తలు పాటించండి. అధిక శ్రమను పంచుకోవడానికి నమ్మకస్తులైన వారికి కొన్ని బాధ్యతలు అప్పగిస్తారు. పుణ్యక్షేత్రముల సందర్శన, ఆధ్యాత్మిక కార్యక్రమముల నిర్వహణ, మానసిక ప్రశాంతతను కలిగిస్తాయి. లిఖిత పూర్వక ఒప్పందములకు వక్ర భాష్యములను తెచ్చే తుంటరి వర్గం పట్ల అప్రమ త్తంగా ఉండండి.బరువు బాధ్యతలకు దూరంగా కొంతకాలం ఒంటరిగా కాలం గడపాలనుకొంటారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# ఫిబ్రవరి - 2014
# రాశిఫలాలు
## మకరం

**మొదటి వారం :** గృహసంబంధమైన విషయాలు అనుకూలంగా, ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఇరుగుపొరుగు వారితో భేదాభిప్రాయాలు చెప్పుకోదగిన సంఘటనలు కాకపోయినా కొంత అసౌకర్యాన్ని కలుగచేస్తాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి. సాంకేతిక వైద్యరంగములలో వినూత్నమైన మీ ఆలోచనలు ప్రజాదరణను, ప్రభుత్వ ఆమోదమును పొందుతాయి. తెలివితేటలకు పదునుపెట్టి వ్యాపార లావాదేవీలలో లాభపడతారు. గత స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకుంటారు.  గతంలో మీ వలన సహాయమును పొందిన వ్యక్తులు అవసరమై నప్పుడు అందుబాటులో ఉండకపోవటం వంటి సంఘటనలను గ్రహస్థితి సూచిస్తోంది.

**రెండవ వారం :** గృహ నిర్మాణము, భూమి, కొనుగోలు మొదలైన విషయాలు నెమ్మదిగా సానుకూల పడతాయి. విదేశీయాన, కంప్యూటర్, విద్య మరియు తత్సంబంధమైన వాటికి వ్యూహాలు అనుకూలంగా ఉంటాయి. సహోదర, సహోదరీ వర్గీయులు కొన్ని కారణముల వలన దూరముగా ఉంటారు. సున్నిత వ్యవహారాలలో ఓర్పును చూపడం వలన లాభపడతారు. ఉద్యోగములలో బదిలీవేటు వున్నా..... ఉన్నత పదవీప్రాప్తి సూచనలు ఉన్నాయి. అన్నీ సానుకూలంగా ఉన్నా... ఆంతరంగిక భయం వీడదు. నిత్యం హనుమాన్ చాలీసా పారాయణ చేయడం చెప్పదగిన సూచన.

**మూడవ వారం :** శుభకార్యాలలో పాల్గొంటారు. తక్కువ పెట్టుబడితో నూతన వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. మీకు అండగా నిలబడతారు అని ఆశించిన ఓ వర్గం వారు సకాలంలో అందుబాటులో లేకపోవడం లోటుగా పరిణమిస్తుంది. మీలో మొండితనం, పట్టుదల అధికమవుతున్నట్లుగా భావిస్తారు. కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు లభిస్తుంది. నూతనమైన బ్యాంక్ అకౌంట్లను ప్రారంభిస్తారు. వాయిదాలలో ఉన్న కోర్టు కేసులు అనుకూలమైన మలుపు తిరుగుతాయి. ఓర్పు, సహనాల విలువ తెలిసి వస్తుంది. నిత్యం తెల్లజిల్లేడు వత్తులతోత గణపతి సన్నిధిలో దీపారాధన చేయడం చెప్పదగినది.

**నాలుగవ వారం :** వాయిదా పడుతూ వస్తున్న విషయాలలో తెగించి నిర్ణయాలను తీసుకుంటారు. సాంప్రదాయాలకు విలువనిచ్చి ఆధునిక పోకడలకు దూరంగా ఉంటారు. ధనవ్యయం అధికంగా ఉంటుంది. మంచి వ్యక్తిగా సమాజంలో గుర్తింపు పొందడానికి కావలసిన విధంగా నడచుకుంటారు. పరపతి కలిగిన సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులతో సంప్రదింపులు జరిపి లాభపడతారు. సంతాన అవసరాలపైన దృష్టిని సారిస్తారు. వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని తగు వసతులు కల్పించడానికి అవిశ్రాంతంగా కృషి చేస్తారు. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాల పరంగా సానుకూల ఫలితాలు గోచరిస్తున్నాయి.

# మార్చి - 2014
# రాశిఫలాలు
# <u>మకరం</u>

**మొదటి వారం :** చేపట్టిన పనులలో విజయం సాధిస్తారు. సంఘంలో విశేష గౌరవం లభిస్తుంది. మీకు నచ్చిన వ్యక్తులతో ఆనందంగా గడుపుతారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ఋణాలను కొంతవరకు తీర్చగలుగుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. సోదరులు, మిత్రుల నుండి ధన,వస్తు లాభాలు పొందు తారు. వివాహ ఉద్యోగయత్నాలు కలిసి వస్తాయి. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. శ్వేతార్క గణపతిని పూజించడం శ్రేయోదాయకం. వ్యాపార విస్తరణకు గాను చేపట్టే చర్యలు కలిసి వస్తాయి.

**రెండవ వారం :** అనుకోని సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఇతరుల విషయంలో జోక్యం వద్దు. కోప తాపాలకు దూరంగా వుండండి. అరటినార వత్తులు అష్టమూలికా తైలంతో కలిపి ప్రతి రోజు దీపారాధన చేయటం అన్ని విధాలా శ్రేయస్కరం. బంధువులు, మిత్రుల నుండి శుభవార్తలు వింటారు. కొత్త ఉద్యోగ అవకాశాలు లాభిస్తాయి. నూతన గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంతతి విషయమై చింతించ వలసిన అవసరము లేదని గ్రహించి ఊపిరి పీల్చుకుంటారు. ఎలర్జీ,అజీర్తి వంటి స్వల్ప ఇబ్బందుల పట్ల అప్రమత్తంగా ఉండటం చెప్పదగిన సూచన. మొండి పట్టుదల ఉపకరించేది కాదని గ్రహించండి.

**మూడవ వారం** నూతన వస్తు, వస్త్రాలను కొనుగోలు చేస్తారు. ఎంతసేపూ ఎదుటివారు మీకు హితవు చెప్పడమేగానీ, కనీసం మీరు చెప్పేది ఆసాంతం వినని వ్యక్తుల వలన చికాకు కలుగుతుంది. గతంలో అమ్మే ఉద్దేశ్యంతో కొనే స్థలాన్ని ఇప్పుడు అమ్మకానికి పెడతారు. ఈ విషయమై కుటుంబ సభ్యులతో సమాలోచనలు సాగిస్తారు. పొదుపుపైన దృష్టిని సారిస్తారు గానీ, అనుకూల ఫలితాలను అందుకోలేరు. రొటీన్ సంతకాలు, అగ్రిమెంట్లు, ఆర్థికపరమైన లావాదేవీల విషయంలో ఆలోచించి నిదానంగా, నింపాదిగా వ్యవహరించండి. ప్రతివిషయాన్ని కీడెంచి, మేలెంచమన్న విధంగా ఆలోచిస్తారు.

**నాలుగవ వారం** ఈ వారం ఆశ్చర్యకరమైన విషయాలను తెలుసుకుంటారు. ప్రజాసంబంధాలు వృద్ధి చేసుకోవడానికి ప్రాముఖ్యతనిస్తారు. ఖర్చులు బరువుగా పరిణమిస్తాయి. నూతన ఆదాయ మార్గాలను ఈ క్రమంలో అన్వేషిస్తారు. కీలక విషయాలలో గోప్యతను పాటించడం ఎంతైనా అవసరం. మీ సలహాలు, సూచనలు కోరుతూ... ఇతరులు మిమ్మల్ని ఆశ్రయిస్తారు. మీరు కూడా వారికి సవ్యమైన సూచనలను అందించగలుగుతారు. కీళ్ళ నొప్పులు బాధిస్తాయి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# ఏప్రిల్ - 2014
# రాశిఫలాలు
# మకరం

**మొదటి వారం** ఆర్థిక లావాదేవీలు అంతంత మాత్రంగా ఉంటాయి. ఋణాలు చేయవలసి రావచ్చు. కొత్త వ్యాపారాల ప్రయత్నాలు ముమ్మరం చేస్తారు. పలుకుబడి నామమాత్రంగా పెరుగుతుంది. స్థిరమైన నిర్ణయాలు సరిగ్గా తీసుకోలేరు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. కుటుంబ కలహాలు మీ ప్రశాంతతకు భంగం కలిగించే సూచనలు ఉన్నాయి. సహోదరీ వర్గానికి సహాయ పడవలసి వస్తుంది. ఆరోగ్య వాహనాల విషయంలో మెలకువ అవసరం. అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం శ్రేయోదాయకం. గ్రహ గతికన్నా....భగవదనుగ్రహం గొప్పదని గ్రహించండి. ప్రయత్నం మీదగానీ పనులు సానుకూల పడవు.

**రెండవ వారం** ఆర్థిక విషయ వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. నూతన ఉద్యోగం లభిస్తుంది. అవకాశాలను అందిపుచ్చుకునే విషయమై సందిగ్ధత లభించదు. ఎవరు మంచివారో! ఎవరు చెడ్డవారో గుర్తించడం కష్టతరంగా పరిణమిస్తుంది. మనస్సుకు తోచించి చేసుకుంటూ...పోవడమే తప్ప క్రమశిక్షణ కరువవుతుంది. ఏది ఏమైనప్పటికీ ఈవారం చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు. పొదుపుపైన దృష్టిని సారించగలుగుతారు. ఈ రాశి విద్యార్థినీ,విద్యార్థులు మరింతగా శ్రమించవలసి ఉంటుంది. కొద్దిపాటి ముఖపరిచయం కలిగిన వ్యక్తులతో జరిపే చర్చాగోష్ఠులు ఉపయుక్తంగా పరిణమిస్తాయి.

**మూడవ వారం** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కార దశకు చేరు కుంటాయి. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. ఉద్యోగులకు అనుకూలకాలం పారిశ్రామిక, వైద్య కళారంగాలలోని వారికి కూడా బాగానే ఉంటుంది. నూతన ఒప్పందాలు అనివార్య కారణాల వలన వాయిదా పడతాయి. ఇందువలన సమయ నష్టమే తప్ప ఆర్థిక నష్టమేర్పడదు. స్థాన మార్పులు ఉండవచ్చు. కీలక నిర్ణయాలు తీసుకోవడానికి శ్రేయోభిలాషులతో సలహాలు సంప్రదింపులు జరుపుతారు. తద్వారా లాభపడతారు. నిత్యం తెల్లజిల్లేడు వత్తులు అష్టమూలికా తైలంతో కలిపి దీపారాధన చేయండి. జమాఖర్చులను ఎప్పటికప్పుడు సరిచూసుకోండి.

**నాలుగవ వారం** మీ ఉన్నతిని చూసి ఓర్చలేని వారు అధికమవుతారు. విలాసాలకు అధికంగా ధనం ఖర్చు చేస్తారు. చిన్న తరహా పరిశ్రమల వారికి అనుకూలం. ఒక మంచికార్యక్రమాలను నిర్వహించడానికి గాను విరాళాలను సేకరిస్తారు. చట్టపరమైన చిక్కులలో చిక్కుకున్న మీ వారిని రక్షించవలసిన గురుతర బాధ్యత మీపైన పడుతుంది. సంతానంలో ఏర్పడుతున్న మొండితనాన్ని నివారించడానికి గాను కొత్త మార్గాలను అన్వేషిస్తారు. కొంతమంది ప్రబుద్ధులు స్వార్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మీతో స్నేహ హస్తం కలుపుతారు. చాలా సందర్భాలలో మీ మంచితనమే మీకు శ్రీరామ రక్ష అవుతుంది.

# మే - 2014

# రాశిఫలాలు

# మకరం

**మొదటి వారం** సన్నిహితులు నిపుణులతో సంప్రదించకుండా ఏ ముఖ్య కార్యక్రమాన్ని అమలు చేయకండి. వివాహాది శుభకార్యాలలో మీ అభిప్రాయాలను, మీ సన్నిహితులు సమర్థించరు. కుటుంబ సభ్యులతో భేదాభిప్రాయాలు వస్తాయి. ఉద్యోగంలో ప్రమోషన్లు వచ్చే సూచనలు. సంగీత, సాహిత్య కళారంగాలలో ప్రత్యేక అభిరుచి కనబరుస్తారు. చిన్ననాటి మిత్రులు దగ్గరవుతారు. వృత్తి ఉద్యోగ వ్యాపారాలలో మీ స్థాయి పెరుగుతుంది. కనుమరుగైన కొన్ని సెంటిమెంటు వస్తువులు దరికి చేరతాయి. ఎవ్వరినీ తక్కువగా అంచనా వేయకండి. మితిమీరిన ఆత్మవిశ్వాసం మంచిది కాదు. నిత్యం అష్టమూలికా తైలంతో దీపారాధన చేయండి.

**రెండవ వారం :** ప్రత్యర్థులు పోటీ దారుల నుండి ఊహించిన విధంగానే పోటీలు ఎదురవుతాయి. అయితే మీరు తీసుకొన్న ముందు జాగ్రత్త చర్యల వల్ల చెప్పుకోదగిన నష్టమేమీ జరుగదు. ప్రజా సంబంధాలు వృద్ధిచేసుకోవటానికి విశేషంగా కృషి చేస్తారు. విద్యార్థినీ, విద్యార్థులు, మేధస్సుకు పదును పెట్టి, విద్యాపరంగా అభివృద్ధిని సాధిస్తారు. మిత్రవర్గం పెరుగుతుంది. తాత్కాలిక అవసరాలకన్నా భవిష్యత్తుకు తత్సంబందిత విషయ వ్యవహారాలకు ప్రాముఖ్యతనిస్తారు. రాజుకన్నా! మొండివాడు బలవంతుడన్న సామెత గుర్తుకు వచ్చే విధంగా ప్రవర్తిస్తారు. నిత్యం నాగసింధూరం ధరించడం మేలు.

**మూడవ వారం :** చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. కోపతాపాలకు దూరంగా వుండడం మంచిది. గృహోపకరణాలు, శుభకార్యాలు మొదలగు వాటికి అధికంగా ధనం ఖర్చు చేస్తారు. బ్యాంకులోనులు మంజూరయ్యే సూచనలు ఉన్నాయి. నిత్యం అష్టమూలికా తైలంతో లక్ష్మీతామర వత్తులను ఉంచి దీపారాధన చేయండి. బంధువుల నుండి విలవైన సమాచారం అందుకుంటారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. అనుకోని అవకాశాలు లభిస్తాయి. నూతన విద్యల యందు ఆసక్తి కలిగి వుంటారు.

**నాలుగవ వారం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. మిత్రులు, బంధువులతో కలిసి ఆనందంగా గడుపుతారు. జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన ఒప్పందాలు కలిసి వస్తాయి. సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. వృత్తి వ్యాపారాలు అనుకూలంగా వుంటాయి. ఇతరుల విషయంలో జోక్యం వద్దు. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. గృహం, వాహనాలను కొనుగోలు చేస్తారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. ఇతరుల ఈర్ష్యా, అసూయలు మీపై ప్రభావం చూపకుండా జాగ్రత్తలు పాటించండి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# జూన్ - 2014

# రాశిఫలాలు

# మకరం

**మొదటి వారం :** రాజకీయంగా గానీ, వృత్తి ఉద్యోగాలలోగానీ, ఉన్నత స్థితి సాధించడానికి అధికంగా శ్రమించి సానుకూల ఫలితాలు సాధిస్తారు. గృహ సంబంధమైన సమస్యలు ఎడతెరిపి లేని మీ ఆలోచనల వలన మానసిక వత్తిడి అధికం అవుతుంది. కోర్టు వ్యవహారాలలో న్యాయ నిపుణుల సలహాలను తీసు కుంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. తద్వారా కొంత లాభపడతారు. కృషితో ఎంతటి కార్యక్రమాలనైనా సాధించవచ్చని నిరూపిస్తారు. నిత్యం మహాపాశుపత కంకణం ధరించడం మంచిది. ఆర్థిక వ్యవహారాలలో గోప్యత, భద్రత పాటించడం చెప్పదగిన సూచన.

**రెండవ వారం :** అన్ని విషయాలలోనూ చాలా నిదానంగా, నింపాదిగా వ్యవహరిస్తారు. శతృవుల వ్యూహము లను భంగం చేస్తారు. అసాధ్యమనుకున్న కార్యక్రమాలలో సైతం కొంత పురోభివృద్ధి సాధించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తారు. సంతాన విద్యా విషయ వ్యవహారాలకు కావలసిన వనరులను సమకూర్చు కుంటారు. బంధువులతో వివాదాలు తప్పకపోవచ్చు. వ్యాపారా లావాదేవీలు అనుకూలంగా ఉంటాయి. పాత ఋణాలు తీరుస్తారు. అప్పుచేకపోవటమే పొదుపుకు తొలిమెట్టు అని దృఢ నిశ్చయానికి వస్తారు. దైవము మీద భారము వేసి, శక్తి సామర్థ్యములను నమ్ముకుంటారు. అందువలన లాభపడతారు.

**మూడవ వారం :** డాక్యుమెంట్సులో అవసరమైన మార్పులు చేస్తారు. ప్రధానమైన కార్యక్రమాలను నిర్వహించడానికి కావలసిన ధనమును వ్యయప్రయాలకోర్చి సమకూర్చుకోగలుగు తారు. పదేపదే పదుగురి సలహాలు తీసుకుంటారు. మీకుతోచినదే చేస్తారు. జీవిత భాగస్వామి తోడ్పాటు లభిస్తుంది. సంతానక్షేమం మానసిక ప్రశాంతతను ఇస్తుంది. వృత్తి ఉద్యోగములకు అవసరమైన ఆధునిక సామాగ్రిని ఏర్పరచుకుంటారు. ఎంతశాంతంగా ఉన్నా ఓర్పు, సహనాలకు అగ్నిపరీక్ష పెట్టేరీతిలో శతృవర్గము మిమ్ములను రెచ్చగొడతారు. ఈ విషయం కాస్త చికాకు కలిగించినా అంతిమ విజయం మీదే అవుతుంది.

**నాలుగవ వారం :** ఈ వారం పరుష సంభాషణలు చోటు చేసుకుంటాయి. మీ నిర్లక్ష్యం వలన కొన్ని చేదు అనుభవాలను ఎదుర్కొన వలసి వస్తుంది. ఒకే సమయంలో అనేకాంశాలను సానుకూల పరచుకోవలసి రావడం వలన మానసికంగా, శారీరకంగా వత్తిడికి లోనవుతారు. పరపతిని ఉపయోగించి అతిముఖ్యమని భావించిన వ్యవహారాలను సానుకూల పరచుకోగలుగుతారు. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది. మీ పరిధులలో లేని అంశాల గురించి కూడా ఎక్కువగా ఆలోచిస్తారు. పరుగెత్తి పాలు త్రాగడం కన్నా నిలబడి నీళ్ళు త్రాగడం మేలని చివరకు భావిస్తారు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# జూలై - 2014
# రాశిఫలాలు
# <u>మకరం</u>

**మొదటి వారం :** వృత్తి వ్యాపార,ఉద్యోగములలో నైపుణ్యమును ఆసక్తినీ చూపిస్తారు. సహచరులలో ఒకరు మీ సన్నిహితులు అవుతారు. విద్యా సాంస్కృతిక కార్యక్రమముల కొరకు చేయు దూర ప్రయాణములు ఫలిస్తాయి. విదేశీ ఉద్యోగములు, కంప్యూటర్ విద్య మొదలగు విషయములు సఫల వంతము అవుతాయి. విలువైన వస్తువులు, నగదు అవసరమైన డాక్యుమెంట్‌ల భద్రత విషయములో జాగ్రత్తను వహించండి. ఏపనినైనా సరే పూర్తికానంతవరకూ బహిర్గతం చేయకండి. న్యాయబద్ధమైన మీ వాదనలకు గాను సంబంధిత అధికారుల అండదండలు లభిస్తాయి. అనునిత్యమూ నాగ సింధూరమును ధరించండి.

**రెండవ వారం :** ఉత్తరప్రత్యుత్తరాలు సాగిస్తారు. లీజులు, లైసెన్సులను తిరిగి పొందడానికి చేసే ప్రయత్నాలలో ఆటంకాలు ఏర్పడతాయి. సేవా ధర్మం పాటించని జీవితం వ్యర్థమని భావిస్తారి. అయితే సామాజిక సేవకు కావలసినంత సమయాన్ని కేటాయించడానికి కావలసిన వనరులు, సమయం రెండూ మీ ఆధీనంలో ఉండవు. వృత్తి, ఉద్యోగాలపరంగా మీ స్థాయి యధాతథంగా ఉంటాయి. పన్నులు వసూలు చేసే అధికారుల నుండి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలను చేపట్టండి. చాపకింద నీరులాగా ఆంత రంగిక వర్గములో ఉన్న నయవంచకులను సకాలంలో గుర్తించి లాభపడగలుగుతారు.

**మూడవ వారం :** ఎంతో శ్రమించి, ప్రత్యేక శ్రద్ధ వహించినప్పటికి వృత్తి,వ్యాపారాలలో సాధారణ ఫలితాలే లభిస్తాయి. మీ నుండి ఉపకారము పొందిన వారి నుండే తిరిగి మీరు సహాయము పొందవలసి వస్తుంది. శారీరక మానసి కోల్లాసానికి, యోగా ధ్యానం వంటివి ఉపకరిస్తాయి. కుటుంబ పురోగతి బాగుంటుంది. జమాఖర్చులకు సంబంధించిన వాటిలోని ఒడిదుడుకులు గుర్తించి మౌనంగా కార్యాచరణలో మార్పులు చేస్తారు. ఈ వారంలో ఏర్పడుతున్న సూర్యగ్రహణం ప్రభావం వలన ప్రతికూల గ్రహస్థితి ఏర్పడుతోంది. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**నాలుగవ వారం :** ఆర్థిక పరమైన అంశాలు కొంతమేర ఆశాజనకంగా ఉంటాయి. వృత్తి, ఉద్యోగాలలో కొన్ని అనుకోని మార్పులు వస్తాయి.మీకు న్యాయం చేయవలసిన వాళ్ళు సంపూర్ణంగా న్యాయం చేయరు. కోర్టు సంబంధిత భూ వివాదాలు, స్థిరాస్తులకు సంబంధించిన వివాదాలు ఒక పరిష్కార దశకు చేరు కుంటాయి. కళా,సాంస్కృతిక, రంగాలలోని వారికి పోటీ ఎదురవుతుంది. చిన్నచిన్న ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. స్త్రీలతో విభేదాలు, స్పర్థలు శృతిమించకుండా ముందే జాగ్రత్తలు తీసుకోండి. శుభకార్యాలలో చురుగ్గా పాల్గొంటారు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మి దేవి పూజ చేయండి.

# ఆగస్టు - 2014
# రాశిఫలాలు
# <u>మకరం</u>

**మొదటి వారం :** ఆదాయాన్ని మించిన ఖర్చులు ఉంటాయి. గృహావసరాలకు, శుభకార్యాల నిర్వహణకు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ఈవారం అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది.' ఓ కంట కన్నీరు, ఓ కంట పన్నీరు' అన్నవిధంగా ఈ వారం శుభాశుభమిశ్రమంగా పనులు సాగుతాయి. ఎంతో కాలంగా మీలో నిద్రాణమైన ప్రతిభ వెలుగుచూస్తుంది. హోదాను పెంచే విధంగా ఒక ఒప్పందాన్ని చేసుకుంటారు. ప్రజా సంబంధాలు అధికంగా కలిగినటువంటి వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. బహుమతులను ఇవ్వడం లేక అందుకోవడం జరుగుతుంది. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని అర్చించండి.

**రెండవ వారం :** సంతాన విద్యా విషయములలో తగు జాగ్రత్తలు తీసుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండడం మంచిది. కుంటుంబం లో శుభ కార్యాల ప్రస్తావన వుంటుంది. శారీరక, మానసిక శ్రమ అధికమవుతుంది. చాకచక్యంగా వ్యవహరించి పనులు పూర్తి చేస్తారు. చట్ట నిబద్ధత లేని మనీస్కీములకు దూరంగా ఉండండి. నిందలు ఆరోపణలు, దుష్ప్రచారము ఇబ్బందిని కలిగిస్తాయి. అయితే ఇవి తాత్కాలికము మాత్రమే కనుక ధైర్యంగా ఉండండి. నిత్యం గృహంలో అష్టమూలికా గుగ్గిలంతో ధూపం వేయడం చెప్పదగిన సూచన.

**మూడవ వారం :** చేపట్టిన పనులలో ఆటంకాలు తొలగి ఊపిరి పీల్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుగా వుంటుంది. కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. పనివారు, సహోద్యోగులు కొన్ని చికాకులు కల్పించిన వాటిని అధిగమిస్తారు.ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం. దూర ప్రయాణాలు లాభిస్తాయి. బంధువర్గానికి ధన సహాయం చేయవలసి వస్తుంది. కొన్ని చర్చలు జరిపి కీలకమైన నిర్ణయాలు తీసుకుంటారు. కాంట్రాక్టులు, స్టేషనరీ, ప్రింటింగ్ సంబంధిత వ్యాపారాలు కొంతమేర సానుకూలంగా ఉంటాయి. పెండింగ్‌లో ఉన్న రిజిస్ట్రేషన్ పనులు సానుకూల పడతాయి.నిత్యం నాగసింధూరం ధరించండి.

**నాలుగవ వారం :** ఆర్థిక ప్రయోజనములు, సున్నితమైన అంశములతోటి, వివాదాస్పదమైన వ్యక్తులతోటి ముడిపడి ఉంటాయి. ఓర్పు-నేర్పులతోనే కార్యసాధన అవుతుంది. సహనమునకు పరీక్షలు ఎదురు అవుతాయి. మీకు రావలసిన ప్రతిఫలము కొద్దికొద్దిగా చేతికి అందుతుంది. న్యాయ బద్ధముగా రావలసిన ధనము వాయిదాల పద్ధతిలో డొనేషన్స్‌ను స్వీకరించినట్లుగా తీసికోవలసి వస్తుంది. సుదర్శన కవచం పఠించడం వలన శ్రేయస్సు సమకూరుతుంది. మీ ఆత్మస్థైర్యాన్ని చూసి అందరూ ఆశ్చర్యపోతారు. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు ఉండటం వలన ప్రతికూల గ్రహస్థితిని లెక్క కట్టరు.

# సెప్టెంబరు - 2014
# రాశిఫలాలు
# <u>మకరం</u>

**మొదటి వారం :** ప్రతిపని రెండవసారి సానుకూల పడుతుంది. స్వల్పకాలిక ట్రాన్సాక్షన్స్ లాభిస్తాయి. మిత్రులతోటి సుదీర్ఘమైన సంభాషణలు సాగిస్తారు. ఊహాలోకాలకు తెరదించి వాస్తవికత దృష్టితో విషయాలను పరిశీలించి అర్థం చేసుకుంటారు. జమాఖర్చులు,ఆదాయ, వ్యయాలు ప్రధాన ప్రస్తావ నాంశాలవు తాయి. యోగా ప్రకృతి వైద్యం వంటివి ఆకర్షిస్తాయి. చాలా విషయాలలో ఒంటరి పోరాటం చేయవలసి వచ్చినప్పటికీ వెనుకడుగు వేయరు. ఆహార, ఆరోగ్య నియమాలు పాటించడం చెప్పదగినది. కారణాలు ఏమైనప్పటికీ ఈ వారం చాలావరకు అన్యమనస్కంగానే ఉంటారు.

**రెండవ వారం :** పనులలో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా వుంటుంది. సమస్యల నుండి బయటపడతారు. ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. మీ ప్రతిభకు గుర్తింపుగా సన్మానాలు జరుగుతాయి. వివాహ, ఉద్యోగ యత్నాలు అనుకూలిస్తాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. మీ పట్ల ఈర్ష్యా,ద్వేషాలు, అధికమవుతాయి. వివాదాస్పద అంశాలను వదిలి వేయడం మంచిది. గణపతి స్వామి వారికి క్షీరాభిషేకం చేయించడం వలన మేలు కలుగుతుంది. ఇది చెప్పదగిన సూచన. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**మూడవ వారం :** నూతన పెట్టుబడులకు తగిన లాభం పొందుతారు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. అతిథుల నుండి శుభవార్తలు అందుకుంటారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. నైపుణ్యంగా సమయస్ఫూర్తితో కట్టుదిట్టమైన కార్యప్రణాళిక రూపొందించుకుంటారు. తద్వారా లాభపడతారు. వారాంతంలో ప్రతికూల ఫలితాలు ఉంటాయి. సంస్థను విస్తరింపచేయడానికి గాను మీరు చేసే ప్రయత్నాలు సానుకూల దిశలో ఉంటాయి.

**నాలుగవ వారం :** ప్రయాణాలను సాగిస్తారు. ఖర్చులు అధికంగా ఉంటాయి. నూతన వ్యాపారాలను ప్రారంభించడానికి అనుకూల సమయమని భావిస్తారు. పంచాయితీలు మధ్యవర్తిత్వాలు రాయబారాలు మేలు చేకూరుస్తాయి. వినోద కార్యక్రమాలకు ఇచ్చిన ప్రాముఖ్యతను వృత్తికి ఇవ్వరు. మూర్ఖమైన నిర్ణయాలు తీసుకుని నష్టపోతున్నటువంటి స్వజనులను సరియైన దారిలో నడిపించడానికి ప్రయత్నాలు సాగిస్తారు. మాట మీద నిలబడే వ్యక్తిగా మంచి పేరును సంపాదిస్తారు. భవిష్యత్తు బంగారు బాటగా ఉంటుంది. ఆశావహ దృక్పథాన్ని కనబరుస్తారు. నిత్యం దుర్గాదేవీ సన్నిధిలో ఎరుపు రంగు వత్తులతో దీపారాధన చేయండి.

# అక్టోబరు - 2014
# రాశిఫలాలు
# <u>మకరం</u>

**మొదటి వారం :** కొన్ని సందర్భాలలో దైవానుగ్రహం మీకు తోడు ఉందని ఋజువు చేసే సంఘటనలు జరుగుతాయి. ఆత్మవిశ్వాసం మరింత పెరుగుతుంది. దూరప్రాంత ప్రయాణాలు చేయడానికి గాను కావలసిన తేదీలను ఖరారు చేసుకుంటారు. అమ్మకాలు, కొనుగోలు అంశాలుప్రాధాన్యతను సంతరించు కుంటాయి. వాయిదా పడుతూ వస్తున్న వ్యక్తిగత పనులను పూర్తి చేసుకోగలుగుతారు. గతంలో మీరు చేసిన శ్రమ ఈ వారం అక్కరకు వస్తుంది. కొంత లౌక్యాన్ని కనబరచగలిగితే ప్రయోజనాలను మరింతగా పొందగలుగుతారు. నిత్యం లక్ష్మీతామర వత్తులతోటి దీపారాధన చేయడం చెప్పదగినది.

**రెండవ వారం :** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. విలువైన వస్తువులు, వాహనాలు కొనుగోలు చేస్తారు. ఆంతరంగిక వ్యవహారాలలో కొన్ని రహస్య ఒప్పందాలు కుదుర్చుకుంటారు. ఆత్మీయుల గురించి కొన్ని ముఖ్యమైన వివరాలు తెలుసుకుంటారు. విద్యా సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రోత్సాహం లభిస్తుంది. కుటుంబ విషయాలలోను, భూ గృహాది విషయాలలోను ఆసక్తి చూపుతారు. చేస్తున్న వృత్తిలో మార్పులు చోటు చేసుకుంటాయి. విదేశాలకు వెళ్లాలనుకునే మీ ఆకాంక్ష నెరవేరుతుంది. నిత్యం నాగసింధూరం ధరించడం శ్రేయోదాయకం.

**మూడవ వారం :** బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి. ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. గృహ విషయాలకు, అతిథి మర్యాదలకు ధన వ్యయాన్ని గ్రహస్థితి సూచిస్తోంది. సమాజములో మీ కీర్తి ప్రతిష్టలు పెంపొందుతాయి. సంతాన విద్యా విషయములకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు. మానసిక ఉద్వేగాన్ని సాధ్యమైనంతగా అదుపుచేసుకోవటం మంచిది. ఆరోగ్యపరంగా కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలను పాటించడం చెప్పదగిన సూచన. ఒకటికి మించిన వ్యాపారాలను చేయాలనుకునే మీ అభిలాష నెరవేరే సూచనలున్నాయి. నిత్యం సిద్ధగంధంతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని అర్చించండి.

**నాలుగవవారం :** ముఖ్యమైన విషయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఉద్యో గాలలో ఏర్పడిన అవాంతరాలు తొలగిపోతాయి. సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నతమైన ఫలితాలను సాధిస్తారు. విందు వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. మీ మీద ఇతరుల ఆధిపత్యం ఎక్కువవుతున్నట్లుగా భావిస్తారు. ఇది మీ భ్రాంతి మాత్రమే సుదీర్ఘమైన ఫోన్ సంభాషణలు సాగిస్తారు. వివాదాస్పద అంశాల విషయంలో చేసేది లేక కలిసొచ్చే కాలం వస్తే అన్ని సద్దుమణుగుతాయని భారం భగవంతుడి మీద వేసి మిన్నకుంటారు. నిత్యం నాగసింధూరం ధరించండి.

# నవంబరు - 2014
# రాశిఫలాలు
# <u>మకరం</u>

**మొదటి వారం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. స్థిరాస్థి వివాదాలు పరిష్కారమవుతాయి. సకుటుంబంగా శుభకార్యాలలో పాల్గొంటారు. పెట్టుబడులకు తగిన సహాయ, సహకారాలు అందుకుంటారు. ఆరోగ్య పరంగా చికాకులు ఎదురైనా అధిగమించగలుగుతారు. నిత్యం శక్తికంకణం ధరించడం అన్ని విధాలా శ్రేయస్కరం. నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. భవిష్యత్తులో అవి ఉపకరిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. రాజకీయ, కళా సాహిత్య రంగాల వారికి సన్మానయోగం. విందు, వినోదాలలో పాల్గొంటారు. వివాదాస్పదమవుతాయన్న అంశాలపట్ల ప్రత్యేక దృష్టిని సారిస్తారు.

**రెండవవారం :** ఉష్ణసంబంధమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొనవలసి వస్తుంది. నూతనమైన ఒప్పందా లను కుదుర్చుకునేటప్పుడు నిష్ణాతుల వెంటకలిగి ఉండటం చెప్పదగినది. మీ ప్రమేయం వల్ల ఒక శుభకార్యం సానుకూల పడేసూచనలున్నాయి. అనుభవాలు నేర్పిన గుణపాఠాలు దృష్టిలో ఉంచుకొని అడుగులను జాగ్రత్తగా వేస్తారు. ఎదుటివారి మనస్సును నొప్పించకుండా పనులను చక్కబెట్టుకోవడం ఎలా అన్నది మిమ్మల్ని ఎంతగానో ఆలోచింప చేస్తుంది. చిట్స్, ఫైనాన్స్ బ్యాంకింగ్ రంగంలోని వారికి అనుకూలం. ధర్మానికి మీరు కట్టుబడి ఉంటారు. ఎదుటివారు కూడా అలానే ఉండాలని భావిస్తారు.

**మూడవ వారం :** భూ వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు.చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. గృహం, వాహనం, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. సభలు, సమావేశాలలో చురుగ్గా పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగస్తులు అధికారులను మెప్పించి తాము అనుకున్న లబ్ధిని పొందగలుగుతారు. సమస్యల నుండి ఎప్పటికప్పుడు బయటపడే విషయం మీదనే దృష్టిని కేంద్రీకరిస్తారు గానీ, శాశ్వతమైన పరిష్కారాలను అన్వేషించరు. విషయ పరిజ్ఞానం పట్ల మీలోని జిజ్ఞాస మరింతగా పెంపొందుతుంది. మంచివారితోటి స్నేహ మేర్పడుతుంది. నిత్యం నాగసింధూరం ధరించండి.

**నాలుగవ వారం :** దూరప్రాంతంలో ఉన్న మీవారికి ఇక్కడి స్థితిగతులను వివరించి వారిని ఆర్థిక సహాయం అర్థిస్తారు. సాంకేతిక విద్యా సంబంధమైన విషయాలలో పురోగతి బాగుంటుంది. అవినీతి పరులకే త్వరితగతిన విజయం లభిస్తుందనే విధంగా ఓ సంఘటన చోటు చేసుకుంటుంది. అదనపు బాధ్యతలను స్వీకరించవలసి వస్తుంది. ఇందువలన లాభమే తప్ప నష్టమేర్పడదు. గృహావసరనిమిత్తపు ఖర్చులు అధికమవుతున్నట్లుగా భావిస్తారు. మీరు చేసే ప్రతిపాదనలు కార్యాలయంలో ఆమోదించబడతాయి. రహస్య ఋణాలను చేస్తారు. దూరప్రయోజనాల దృష్ట్యా ఇటువంటి వ్యవహారాలు తప్పని పరిస్థితి. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

# డిసెంబరు - 2014
# రాశిఫలాలు
# మకరం

**మొదటి వారం :** ఆర్థిక స్థితిగతులు గొప్పగా కాకపోయినా అనుకూలంగానే ఉంటాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా మీ స్థాయి యధాతథంగానే ఉంటుంది. వైవాహిక జీవితంలో స్వల్పమైన ఒడిదుడుకులు చోటు చేసుకుంటాయి. సర్దుకుపోవడం మంచిది. కుటుంబంలోని పెద్దల పట్ల మీ బాధ్యతలను సక్రమంగా నిర్వహించగలుగుతారు. పొదుపుపథకాలను ఆశించిన విధంగా అవలంబించలేరు. సాధ్యమైనంతవరకు మితంగా మాట్లాడటం చెప్పదగినది. మీ యొక్క మంచితనం హఠాత్తుగా కొంతమందికి గుర్తుకు వస్తుంది. దిశాదశా లేని ఆలోచనలు స్థిరమైన నిర్ణయాలు తీసుకోవడానికి ఉపకరించవు. నవగ్రహ దోష నివారణార్థం నిత్యం సర్పదోష నివారణా చూర్ణంతో సర్వరక్షాచూర్ణం కలిపి స్నానమాచరించండి.

**రెండవ వారం :** పనులలో విజయం సాధిస్తారు. వ్యాపార విస్తరణకు గాను కొంత ఋణాలను చేస్తారు. చేసిన ఋణాలను సకాలంలో తీర్చగలుగుతామన్న ధైర్యాన్ని కూడా కలిగి ఉంటారు. సెంటిమెంట్ వస్తు భద్రతపట్ల జాగ్రత్తలు అవసరం. సహోదరీ వర్గంతో అభిప్రాయభేదాలు చోటు చేసుకునే సూచనలున్నాయి. మీ సహజ శైలికి భిన్నంగా మీ నడవడిక సాగుతుంది. కొత్త అవకాశాలు మీకు అందివస్తాయి. నేర్పుగా ఉపయోగించుకోండి. మిత్ర బృందాలు మీ వెన్నుతట్టి ముందుకు నడిపించేవారు మీకు అందుబాటులో ఉండటం అయాచిత వరంగా పరిణమిస్తుంది. నిత్యం ఇష్టదేవతా సన్నిధిలో అష్టమూలికాతైలంతోదీపారాధన చేయండి.

**మూడవ వారం :** కీర్తి ప్రతిష్టల కోసం ఎక్కువగా ప్రాకులాడుతారు. చాలా వరకు ఊహాలోకాలలోనే విహరిస్తారు. స్థిరాస్తుల వృద్ధికి మీరు చేసే ప్రయత్నాలు నామమాత్రంగా కలిసి వస్తాయి. వృత్తి, ఉద్యోగాల పరంగా నూతన నిర్ణయాలు తీసుకొనక పోవడం మంచిది. మీరంటే గిట్టనివారు మిమ్మల్ని ఇరుకున పెట్టే ప్రయత్నాలు సాగిస్తారు. వివాదాస్పద అంశాలలో మీ తప్పులేదని ఋజువవుతుంది. ఎలర్జీవంటి ఇబ్బందులను ఎదుర్కొన వలసి రావచ్చు. సంతానం మంచి స్థితికి చేరుకొనడానికి గాను చేస్తున్న కృషి మీకు ఆనందం కలిగిస్తుంది. మీ పరోక్షంలో జరుగుతున్న విషయాలను ఓకంట గమనిస్తారు.

**నాలుగవ వారం :** ఈ వారంలో ఏర్పడుతున్న చంద్రగ్రహణ ప్రభావం వలన ప్రతికూల పరిస్థితిని గ్రహస్థితి నిర్దేశిస్తోంది. గ్రహణ దోష పరిహారార్థం శివాలయంలో మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేయించండి. నిత్యం రుద్రకవచం పఠించండి. అన్నిరంగాలలోని వారు మెలకువగా వ్యవహరించడం మంచిది. ప్రయాణాలు అగ్రిమెంట్లు, రొటీన్ సంతకాలు కీలకమైన చర్చలు వంటి విషయాలలో ఎంత జాగ్రత్తగా మెలిగితే అంతమంచిది. వాయిదా వేయడం ఉత్తమం. ఎదుటివారితో సంభాషించేటప్పుడు అభిప్రాయ భేదాలు చోటుచేసుకునే సూచనలున్నాయి. సెల్ఫ్ డ్రైవింగ్ మంచిది కాదు.